ఉరివేసుకొని వృద్ధుడి ఆత్మహత్య

రామకృష్ణాపూర్, జనవరి 18: రామకృష్ణాపూర్‌లోని జవహర్‌నగర్‌లో నివాసం ఉండే కడమంచి భీమరాజు (70) శనివారం తెల్ల వారు జామున ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్ఐ జీ రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమ రాజు సింగరేణి రిటైర్డ్ కార్మికుడు. 13 సంవ త్సరాల క్రితం భార్య చనిపోవడంతో ఒంట రిగా ఉంటున్నాడు. కొన్ని రోజులుగా అనా రోగ్యంతో బాధపడుతున్నాడు. మనస్తాపం తో ఇంటి ముందు షెడ్‌లో ఉరివే సుకున్నాడని తెలిపారు. ఉదయం అతని కుమారుడు కడమంచి భీమన్న చూసి కుటుంబ సభ్యులకు తెలిపి మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి చనిపోయాడని తెలిపారు. భీమన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

మంచిర్యాల టౌన్(దండేపల్లి), జన వరి18:దండేపల్లి మండలంలోని లింగా పూర్, మేదరిపేట గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహిం చారు.దాడుల్లో 2 లీటర్ల గుడుంబా, 95 కిలోల బెల్లం, 10 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. బోడ పంచి బాయి, గోలి రమేశ్‌పై కేసులు నమోదు చేశారు. తనిఖీలో ఎక్సైజ్ ఎస్ఐ మౌనిక, సిబ్బంది ఉన్నారు.

ఏడుగురిపై కేసు.. 14 మంది బైండోవర్

బెజ్జూర్, జనవరి 18 : మండలంలోని లంబాడీగూడ, సలుగుపల్లి, రెబ్బెన గ్రామా ల్లోని నాటుసారా తయారీ స్థావరాలపై దాడి చేసి ఏడుగురిపై కేసు నమోదు చేసి 14 మంది బైండోవర్ చేసినట్లు శనివారం కాగ జ్‌నగర్ ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. ఈ సంద ర్భంగా 40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసి నాటు సారా కోసం సిద్ధం చేసి 800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఏడుగురిపై కేసు నమోదు చేయగా, మరో 14 మందిని బెజ్జూర్ తహసీల్దార్ భూమే శ్వర్ వద్ద బైండోవర్ చేయించారు. ఈ దాడుల్లో ఎస్ఐలు లోభానంద్, సురేశ్, ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్ద వాగులో పడి ఒకరి మృతి

కెరమెరి, జనవరి 18: ఇందాపూర్ పెద్ద వాగులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. ఎస్ఐ విజయ్ తెలి పిన వివరాల ప్రకారం దేవాపూర్ దేవడకు చెందిన కోట్నాక మారు(30) ఈ నెల 16న పోతురాజు జాతరకు వెళ్తున్నాని ఇంటి నుంచి బయలు దేరాడు. రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో జాతరతో పాటు బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. శనివారం పెద్ద వాగులో మృత దేహం దొరకడంతో మారుదేనని గుర్తిం చారు. తండ్రి కోట్నాక దౌలత్ రావ్ ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దాడికి పాల్పడిన ఇద్దరు అరెస్ట్

మంచిర్యాల అర్బన్, జనవరి 18: ఈ నెల 15న బీజేపీ పార్టీ నాయకుడు జయరామా రావుపై దాడికి పాల్పడిన ఇద్దరిని అరెస్ట్ చేసి నట్లు మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్ రావు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం సీఐ వెల్లడించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల చెపల మార్కెట్లో గౌతమినగర్ కు చెందిన మిట్టపల్లి జయరామారావుపై జరి గిన దాడిపై అతని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్ఐ కిరణ్ కుమార్ దర్యాప్తును ప్రారంభిం చారన్నారు. గొడవ జరిగిన స్థలంలో ప్రత్యక్ష సాక్షులను విచారించగా సాయితేజ, సంజీవ్ ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

పేకాడిన ఆరుగురి అరెస్ట్

బెల్లంపల్లి, జనవరి 18 :మండలంలోని పాత బెల్లంపల్లి శివారులో పేక ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను తాళ్లగురిజాల పోలీ సులు శనివారం రాత్రి అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రమేశ్ తెలిపారు. సమాచారం మేకు శిబి రంపై దాడి చేయగా పాత బెల్లంపల్లికి చెందిన చింతం కృష్ణస్వామి, బెడద తిరు పతి, సింగతి మధుకర్, సింగతి కుమార్, గోపీ, కుదిరి సత్యనారాయణను పట్టుబడి నట్లు పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి రూ.18,850 నగదు పట్టుకుని మూడు బైక్‌లను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించినట్లు వెల్ల డించారు. ఆరుగురిపై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో చంద్ర వెల్లి ప్రాథమిక సహకార సంఘంలో ప్రధాన సభ్యుడితో పాటు, కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండడంతో వారిని కేసు నుంచి తప్పించడానికి మండల ఓ ముఖ్య నాయకుడు మంతనాలు జరిపినట్లు సమ చారం. చివరకు మీడియాకు తెలియడంతో ఎట్టకేలకు వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

నేడు చెన్నూర్‌లో రక్తదాన శిబిరం

చెన్నూర్, జనవరి 18: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో చెన్నూర్‌లోని సాయి రాం ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ వారు ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జాడి తిరుపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆపదలో ఉన్న వారికి రక్తం అందించేందుకు రక్తదాన శిబిరాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు.

హాస్టల్ విద్యార్థుల కోసం దుప్పట్లు అందజేత

కలెక్టర్‌కు దుప్పట్లను అందజేస్తున్న శ్రీపతి బాపురావ్

హాజీపూర్, జనవరి 18 : గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోరం (టీఎ న్జీవో అనుబంధం) ఆధ్వర్వంలో హాస్టల్‌లో చదువుతున్న పేద విద్యార్థులకు చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు దుప్ప ట్లను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యద ర్శుల ఫోరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. హాస్టల్ విద్యార్థుల కోసం దుప్పట్లు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో వెంకటేశ్వర్ రావ్, ఇన్‌చార్జి డీఎల్‌పీవో షేక్ సద్దర్ అలీ, హాజీపూర్ ఎంపీవో ఉమర్ శరీఫ్, మండల పంచాయతీ అధికారుల జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీపతి బాపురావ్, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అసోసి యేట్ అధ్యక్షుడు బొడ్డు శ్రావణ్, జిల్లా ఫోరం అధ్యక్షుడు చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షులు నాగరాజు, సుమన్, కోశాధికారి శ్రీనివాస్‌తో పాటు పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వీధి దీపాల ప్రారంభం

మంచిర్యాలటౌన్, జనవరి 18: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదోవార్డు పాత మంచిర్యాలలో రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటచే సిన వీధి దీపాలను శుక్రవారం రాత్రి మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య ప్రారంభించారు. పాతమంచిర్యాల నుంచి రంగం పేట, అండాళమ్మకాల నీలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం కౌన్సిలర్ బొలిశెట్టి సునీత కిషన్ ప్రత్యేక చొరవ తీసుకుని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభం

కోటపల్లి, జనవరి 18 : కోటపల్లి మండలంలోని ఆలుగామ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ కుమ్మరి సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను కోటపల్లి ఎస్ఐ రాజేందర్ ప్రారంభించారు. 40 టీంలు పాల్గొనగా ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేల నగదు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.25వేల నగదు అందించనున్నట్లు తెలిపారు.

ఓపెన్‌జిమ్ ప్రారంభం

మంచిర్యాలటౌన్, జనవరి 18: మంచిర్యాల పట్టణం ఐదోవార్డు వేంకటే శ్వర స్వామి ఆలయ ఆవరణలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన ఓపెన్ జిమ్‌ను శనివారం వార్డు కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన కార్యవర్గం

హాజీపూర్, జనవరి 18 : తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల (టీఎన్జీవో) పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ నూతన కార్య వర్గాన్ని శనివారం ఆ సంఘ భవన సముదాయంలోని సమావేశ మంది రంలో ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన శ్యామ్‌సుందర్ రెడ్డి తెలిపారు. గృహ నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా గడియారం శ్రీహరి, కార్యదర్శిగా మహ్మద్ హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా ఎస్ మెండయ్య, సంయుక్త కార్యదర్శిగా భూముల రామ్మోహన్, కోశాధికారిగా రాజమౌళి, కార్యవర్గ సభ్యులుగా గోపాల్, కళావతి, ఏవీఆర్‌డీ ప్రసాద్, ఇంతియాజ్, లీగల్ అడ్వైజర్‌గా పుప్పాల హన్మంతరావు, సంతోష్, రమేశ్, తిరుపతి రెడ్డి, సలహాదారులుగా శ్రీపతి బాపురావ్, పొన్న మల్లయ్య, గోవింద రెడ్డి, శ్రీమతి లలిత, సునీత ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికైన కార్య వర్గాన్ని శాలువా, పూల మాలలతో సన్మానించారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి : డీపీవో

మంచిర్యాల టౌన్(లక్షెట్టిపేట), జనవరి18: ప్రతి ఒక్కరూ పరిసరాలు శు భ్రంగా ఉంచుకోవాలని డీపీవో వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని చం దారం, తిమ్మాపూర్ జీపీలను శనివారం సందర్శించారు. ప్లాస్టిక్ నివా రణపై అవగాహన కల్పించారు. డంప్ యార్డును పరిశీలించారు. ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలన్నారు. అనంతరం జీపీని సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, జీపీ కార్య దర్శులు శ్రీలత, దుర్గాదేవి ఉన్నారు.

దవాఖాన సూపరింటెండెంట్‌గా కిరణ్‌కుమారి

బెల్లంపల్లి, జనవరి 18 : వందపడకల దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమారి నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం సూపరింటెం డెంట్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన డాక్టర్ రవి అనారోగ్యంతో సెలవులో ఉన్నారు. దవాఖానలో సివిల్ సర్జన్ ప్రత్యేక వైద్యురాలు, గైనకాలజిస్ట్ కిరణ్‌కుమారిని నియమిస్తూ వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కిరణ్‌కుమారికి వైద్యులు, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీని వాస్ ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సేవాభావంతో పనిచేయాలి

హాజీపూర్, జనవరి 18 : ఉద్యోగులు ఐక్యంగా ఉంటు సేవాభావంతో పని చేయాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో పద్మశాలీ ఉద్యోగుల క్యాలెండర్‌ను పద్మశాలీ ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ సేవలో ముందుంటూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ పేదలను ఆదు కునే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పొన్న మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సురేందర్, కార్యవర్గ సభ్యులు వాసు దేవ మూర్తి, సత్యనారాయణ, వెంకటేశ్, సత్యనారాయణ, కళావతి,, శ్రీదేవి, రాజశేఖర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నస్పూర్, జనవరి 18 : ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించాలని అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా దినప త్రికలు, చానల్లు, హోర్డింగుల ద్వారా, ఉపన్యాసం, వ్యాసరచన, సెమినా ర్‌ల ద్వారా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

మెగా ప్లాంటేషన్‌పై అవగాహన

బెల్లంపల్లి, జనవరి 18 : ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎన్ఎ స్ఎస్ కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్ అనే అంశంపై శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆవుల అంజయ్య కళాశాల ఆవరణలో లెక్చ రర్లు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ అండ్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ హోమ్ ప్రీఫైనల్ పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినే టర్ ఎడ్ల సోమయ్య, లైబ్రరీయన్ నరేంద్రకుమార్, లెక్చరర్లు శ్రీకృష్ణవేణి, చంద్రయ్య, లక్ష్మణ్, రాజేశ్, సత్తయ్య,విమల్‌కుమార్, తిరుమలదేవి, లక్ష్మణ్, నవీన్, పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ గడువు పొడిగింపు

మంచిర్యాల (ఏసీసీ), జనవరి 18: పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు అందించే ఉచిత ఫౌండేషన్ శిక్షణ గడువును వచ్చేనెల 15 వరకు పొడిగించినట్లు శనివారం ఒక ప్రకటనలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధి కారి నీరటి రాజేశ్వరి తెలిపారు. గ్రూప్ 1,2, 3, 4 కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు హాజ రయ్యే అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే 4 నెలలపాటు శిక్షణని స్తామని పేర్కొన్నారు. ఆసక్తికల అభ్యర్థులు ఫిబ్రవరి 15 లోపు అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో కలెక్టరేట్లోని తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఇతర వివరాలకు అభ్యర్థులు సెల్ నంబర్ 9705912145 సంప్రదించాలని సూచించారు.

అండర్ ట్రయల్ కేసులను పరిష్కరించాలి

- కుమ్ర భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్జి ఎంవీ రమేశ్

మాట్లాడుతున్న జడ్జి ఎం.వీ రమేశ్

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 18: జిల్లాలో ఉన్న అండర్ ట్రయల్ కేసు లను సమన్వయంతో పరిష్కరించాలని కుమ్ర భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్జి ఎంవీ రమేశ్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టులోని తన కార్యాల యంలో జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, ఆర్డీవో లోకేశ్వరరావు, సబ్ జైలర్ ప్రేమ్ కుమార్‌తో కలిసి అండర్ ట్రయల్ కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ అండర్ ట్రయల్ కేసులకు సంబంధించి కక్షిదారుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. చార్జి షీట్ వేసినా వేయని కేసులకు సంబంధించిన వివరాలు ఎప్పటి కప్పుడు నమోదు చేయాలన్నారు. బెయిల్ మంజూరైన వెంటనే నిర్ణీత నిబంధనలు పాటిస్తూ వారిని విడుదల చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు అండర్ ట్రయల్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లని అన్నారు. జిల్లా కేంద్రంలో డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ క్రైమ్ సీఐ శ్రీధర్ పాల్గొన్నారు.

రెబ్బెన జనవరి 18: రెబ్బెన మండలం గంగాపూర్‌ని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్జి రమేశ్ దంపతులు ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.

బడి బయట పిల్లల సర్వే పరిశీలన

చెన్నూర్ రూరల్ : బడిమానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించిన పోలీసులు

విద్యార్థితో మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

మంచిర్యాల టౌన్ (లక్షెట్టిపేట), జనవరి18: లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్ వీకర్ సెక్షన్‌లో బడి బయట పిల్లల సర్వేను జిల్లా విద్యాధికారి యాదయ్య శనివారం పరిశీలిం చారు. విద్యార్థులందరూ పాఠశాలలకు సక్ర మంగా హాజరు కావాలన్నారు. అనంతరం పట్టణంలోని నవోదయ పరీక్ష కేంద్రాలతో మండల విద్యా వనరుల కేంద్రాన్ని సంద ర్శించారు. పోలీసులు చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జైపూర్ ఏఎస్ఐ నాగారాజు, హెడ్ కానిస్టేబుల్ జగన్మోహన్ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నూర్ రూరల్, జనవరి 18: జైపూర్ పోలీ సులు, ఆపరేషన్ స్మైల్ బృందం ఆధ్వ ర్యంలో చైల్డ్ వెల్ఫేర్ సహకారంతో మండ లంలో బడిమానేసిన పిల్లల కోసం పోలీ సులు సర్వే చేపట్టారు. కత్తెరశాల గ్రామంలో నలుగురు పిల్లలను గుర్తించారు. వారిని చెన్నూర్‌లోని జెడ్పీ పాఠశాలలో చేర్పిం చారు. పోలీసులు చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జైపూర్ ఏఎస్ఐ నాగారాజు, హెడ్ కానిస్టేబుల్ జగన్మోహన్ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, జనవరి 18 : కాసిపేట మండలం లోని ధర్మారావుపేట స్కూల్ కాంప్లెక్స్ పరి ధిలోని నాయకపుగూడ, వరిపేట, బుగ్గ గూడెం గ్రామాల్లో సీఆర్పీ మడావి తిరుపతి ఆధ్వర్యంలో బడి బయట పిల్లలను గుర్తిం పుపై సర్వే భాగంగా ఒకరిని గుర్తించారు.

సర్వేపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

సర్వే పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

పెంచికల్ పేట్, జనవరి18 : నూతన రేషన్ కార్డులు సర్వేపై నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా శనివారం మండలంలోని బొంబాయి గూడ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తుదారులు తమ కుటుంబ సభ్యుల వివరాలతో దరఖాస్తు పరి శీలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఆల్బర్ట్, పంచాయతీ కార్యదర్శి నరేశ్, జూనియర్ అసిస్టెంట్ విజయ్ తదిత రులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

హాజీపూర్, జనవరి 1 : మండలంలోని దొన బండ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదు వుతున్న రశ్మిత ఖోలో ఇండియా బాలికల అండర్-17 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపి కైంది. గత నెల 21వ తేదీన జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మాండ్లు తెలిపారు. (ఈ నెల 18) శనివారం నుంచి ఈ నెల 23వ తేదీ వరకు సిద్దిపేట జిల్లాలో వర్గల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన రశ్మి తను పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో పాటు పీఈటీ శ్రీనివాస్, ఉపాధ్యాయనీ, ఉపా ధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ప్రభుత్వ భూమి స్వాధీనం

భూమిని స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

తాండూర్, జనవరి 18 : మండలం లోని అచ్చలాపూర్ గ్రామ శివారు సర్వే నంబర్ 972లో 13 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ వీవీఆర్‌కేడీ ప్రసాద్ తెలిపారు. అచ్చలాపూర్ శివారులో ప్రభుత్వ భూమి గతంలో కలెక్టర్ ఆదేశాల మేరకు 13 ఎకరాలు అటవీశాఖకు కేటా యించారు. కొంత మంది ఆక్రమించి మామిడి తోట సాగు చేశారు. ఈ విష యంపై కలెక్టర్ ఆదేశానుసారం శనివారం అటవీశాఖ సౌజన్యంతో, రెవెన్యూ, ఆర్ అండ్‌బీ, పోలీసుశాఖలతో కలిసి సంయు క్తంగా మోఖా పైకి వెళ్లి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, ఆ స్థలంలో హెచ్చ రిక బోర్డులు ఏర్పాటు చేశామని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డీ కిర ణ్‌కుర్, గిర్దావార్ ఎజాజోద్దీన్, అటవీ శాఖ, ఆర్‌అండ్‌బీ అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

టేలాలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

మందమర్రి, జనవరి 18: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్‌లో గల ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రహరీని ఆనుకుని కొందరు వ్యక్తులు అక్రమంగా ఏర్పాటు చేసిన టేలాలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రహరీని ఆనుకుని వేసిన టేలాలను మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు ఆదే శాల మేరకు శనివారం సిబ్బంది తొలగిం చారు. టేలాలను ట్రాక్టర్ల సహాయంతో మున్సిపల్ కార్యాలయానికి తరలిం చారు. ఈ సందర్భంగా కమీషనర్ వెంక టేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మా ణాలు, టేలాలను ఏర్పాటు చేయరాదని ఆయన తెలిపారు.

పత్తి కొనుగోలు చేయాలని రైతుల నిరసన

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 18: జిల్లా కేంద్రంలోని అదిలాబాద్ ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న బాలాజీ జిన్నింగ్ మిల్లు వద్ద పత్తి రైతులు శనివారం ఆందోళనకు దిగారు. శుక్రవారం పత్తి విక్రయించే దుకు మొత్తం 130 వాహనాలు రాగా 100 వాహనాల పత్తిని తీసుకొని మిగతా పత్తిని శనివారం కొనుగోలు చేస్తామని సీసీఐ అధికారులు తెలిపారు. శనివారం ఎంతసేపటికి పత్తి కొనుగోలు ప్రారంభం కాక పోవడంతో అధికారులను అడగగా సోమవారం తీసుకుంటామని చెప్పగా రైతులు ఆగ్రహంతో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు అక్కడికి వచ్చి రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

పాఠశాల తనిఖీ

కౌటాల, జనవరి 18 : మండలంలోని తలోడి ప్రాథమిక పాఠశాలను ఎంఈవో గావుడే హన్మంతు శనివారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ విద్యార్థుల విద్యా సామర్థ్యా లను పెంపొందించాలని సూచించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని హెచ్ఎం లూర్దు రాజుకు సూచించారు. దివ్యాంగురాలైన ఉపాధ్యా యురాలు సముద్రబాయి బోధన తీరును పరిశీలించి అభినందించారు.

సినిమా షూటింగ్ హబ్‌గా చెన్నూర్

- దర్శక నిర్మాత డీ.సురేశ్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న సురేశ్‌కుమార్

చెన్నూర్ టౌన్, జనవరి 18 : సినిమా షూటింగ్‌లకు మంచిర్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో చెన్నూర్ ఏరియా ఎంతో అను కూలంగా ఉంటుందని సినీ దర్శకుడు, నిర్మాత డి.సురేశ్ కుమార్ తెలిపారు. చెన్నూర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. ఇండియాలోనే ఓటీపీ ప్లాట్‌ఫాం హైదరాబాద్ అని, 9 ఓటీటీ ప్లాట్ ఫామ్స్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో షూటింగ్‌లు కొనసా గేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు చూడాలని కోరారు. మంచిర్యాల జిల్లాలోనూ అనేక పర్యాటక ప్రాంతాలు, గోదావరి తీరం, పచ్చికబయళ్లు ఉన్నాయన్నారు. తెలంగాణ కోనసీమ చెన్నూర్ అని చెప్పడం అతిశయోక్తి కాద న్నారు. పాపికొండలను తలపించేలా గోదా వరి రెండు కొండల నడమ ఇక్కడి ప్రాంతం లోనూ ప్రవహించడం చూశానని చెప్పారు. చెన్నూర్‌కు సమీపంలో మొసళ్ల మడుగు వద్ద అందమైన షూటింగ్ ప్రాంతం ఉందని, భీమారం అటవీ, ఉత్తరంగా ప్రవహిస్తున్న గోదావరి, అద్భుతమైన దేవాలయాలు ఉన్నాయని, కాళేశ్వరం దేవాలయం కూడా చెన్నూర్‌కు 13 కిలోమీటర్ల దూరంలోనే ఉందని వివరించారు. స్థానిక ప్రజాప్రతిని ధులను, మంత్రులు కూడా ప్రత్యేక చొరవ తీసుకొని ఇక్కడి ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మారెపల్లి రామ మూర్తి, కేవీయం ప్రకాశ్ రావు పాల్గొన్నారు.

యాంటీ థెఫ్ట్ అలారం సిస్టంను ఏర్పాటు చేసుకోవాలి

- రామగుండం సీపీ శ్రీనివాస్

యాంటీ థెఫ్ట్ తాళాలపై అవగాహన కల్పిస్తున్న సీపీ శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, జనవరి 18: నేరాల నియంత్రణలో సాంకేతిక అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలని, ఇటీవల ఇండ్లల్లో దొంగతనాలు పెరుగు తున్న నేపథ్యంలో యాంటీ థెఫ్ట్ అలారం లాక్‌లను వినియోగించడంతో దొంగతనా లను అదుపు చేయవచ్చని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శని వారం కమిషనరేట్లో అధికారులతో ప్రజలకు మీడియా సమావేశం ఏర్పాటు చేసి యాంటీ థెఫ్ట్ తాళాలపై అవగాహన కల్పించారు. ఇంటికి ఉన్న యాంటి థెఫ్ట్ అలారం తాళాన్ని ఎవరైనా కీ లేకుండా తీసేందుకు ప్రయత్నిస్తే అలారం శబ్దం ఏకంగా 105 నుంచి 110 డీబీతో మోగు